RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 255 సోమవారం 14 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2

- 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్
- ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది.

హైదరాబాద్, ఏప్రిల్ 13: అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు. సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు

**దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారిందని,**

- పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు.
- జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.
- దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారింది.
- తెలంగాణలో ఎంత స్పీడ్‌గా ఆ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్?గా ఓడిపోయిందని ఎద్దేవా చేశారు.



2లో

సిద్దిపేట జిల్లా: సన్నబియ్యం పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. పేదలకు సన్నబియ్యం పేరుతో 40 శాతం నూకలే ఇస్తున్నారని ఆగ్రహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలకు ఏ విధంగా నూకలు లేని సన్నబియ్యం ఇచ్చామో, అదే విధంగా కాంగ్రెస్ హామీ మేరకు అర్హులందరికీ స్వచ్ఛమైన బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో మాజీ మంత్రి సమావేశం అయ్యారు. ఈనెల 27న వరంగల్ వేదికగా నిర్వహించే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రజలు విసిగిపోయారు..!

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..” మిగతా..2లో

## మెదక్ జిల్లా నుంచి టార్గెట్ లక్ష మంది.. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై హరీష్ రావు



2

- ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందిని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాట్లు చేపడుతున్నామని
- ఎంత స్పీడుగా కాంగ్రెస్ గెలిచిందో అంతే స్పీడుగా అవుట్ అయిందని

గజ్వేల్, ఏప్రిల్ 13: ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బీఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందిని లక్ష్యంగా పెట్టుకొని ఏర్పాట్లు చేపడుతున్నామని అందుకు భిన్నంగా ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని రాష్ట్ర మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2001 నుండి 2014 వరకు హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల్లో అనేక సభలను నిర్వహించుకున్నాం.


# ఏపీ ప్రజలకు గుడ్? న్యూస్! – “నెరవేరనున్న పేదల సొంతింటి కల”

**దాదాపు 5లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చిన గత టీడీపీ ప్రభుత్వం**

**– తాజాగా ఆదేశాలు**

**పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది.**


**ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు**



వివరాలు 2లో..

అమరావతి : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న 1.18 లక్షల ఇళ్లను జూన్ 12 నాటికి పూర్తి చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు గడువు నిర్దేశించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కానున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మిగతా..2లో

# భూమనపై చట్టపరమైన చర్యలు హోం మంత్రి అనిత



2లో

**తిరుమల గోశాలలో గోవులు చనిపోయాయన్న భూమనపై హోంమంత్రి అనిత ఆగ్రహం**

**అసత్య ప్రచారాలతో టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని వెల్లడి**

తిరుమల : తిరుమల గోశాలలో గోవులు చనిపోయాయన్న భూమన వ్యాఖ్యలపై హోం మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నేత భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# విశాఖలో హీట్ ఎక్కిస్తున్న జనసేన చీలికలు.. జీవీఎంసీ రాజకీయాలు

- విశాఖలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది.
- పార్టీల మధ్య చేరికలు, చీలికలు, అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలు నగర రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి.
- రాబోయే ఎన్నికలు ఈ పరిణామాలను మరింత వేడెక్కించనున్నాయి.?
- ఈ క్రమంలోనే క్యాంప్ రాజకీయాల విషయంలో జనసేన కార్పొరేటర్లు చీలిపోయారని తెలుస్తోంది.



విశాఖలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ల మధ్య జరుగుతున్న చర్చలు, విభజనలు, రాజకీయ వ్యూహాలు చర్చనీయాంశంగా మారాయి. వైసీపీ, టీడీపీ వంటి పార్టీల బాటలోనే జనసేన కూడా తన రాజకీయ వ్యూహాలను రూపొందిస్తోంది. ఇటీవల, మలేషియాకు కొంతమంది జనసేన కార్పొరేటర్లు వెళ్లడం, పార్టీకి సంబంధించి అనేక చర్చలకు దారితీసింది. జనసేనలోని కీలకమైన వ్యక్తులు, ముఖ్యంగా మూర్తి యాదవ్, పార్టీ రాజకీయాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నాదెండ్ల మనోహర్ విశాఖకు వచ్చినప్పుడు, 11 మంది కార్పొరేటర్లతో సమావేశమై, పార్టీకి సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. మిగతా..2లో

# మంగళగిరిలో జోరుగా అభివృద్ధి,



2లో

**మంగళగిరిలో వంద పడకల ఆస్పత్రికి భూమిపూజ చేసిన లోకేశ్**

**నేటితో పూర్తి కానున్న మన ఇల్లు కార్యక్రమం**

**మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేంతవరకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.**

# ఏపీలో దారెత్తిస్తోన్న ఎండలు నేడు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు



2

- రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఎండలు
- 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాల్లో వడగాలుల సూచన

అమరావతి : రాష్ట్రంలో ఎండ తీవ్రత రోజురోజుకు మరింత పెరుగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిస్తోంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 14 - 04 - 2025

## విశాఖలో హీట్ ఎక్కిస్తున్న జనసేన చీలికలు.. జీవీఎంసీ రాజకీయాలు

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో, జనసేన క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని, పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఆదేశాలను శిరసా వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు, తమ రాజకీయ వ్యూహాలను మార్చుకుండా, క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని ప్రకటించారు. వైసీపీ నుంచి జనసేనలో చేరిన కొంతమంది కార్పొరేటర్లు మాత్రం క్యాంప్ రాజకీయాలకు చేరుకుంటున్నారు. ఇది పార్టీలో విభజనలకు దారితీస్తోంది. పార్టీ హైకమాండ్ నిర్ణయాలను ఎవరూ ధిక్కరించకూడదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, నలుగురు జనసేన కార్పొరేటర్లు ఇప్పటికే మలేషియాకు వెళ్లారు, మిగిలిన నాలుగు కార్పొరేటర్లు కూడా త్వరలోనే వెళ్లనున్నారు. ఈ ప్రయాణాలు, పార్టీకి సంబంధించిన వ్యూహాలను మరింత బలపరచడానికి, సంబంధాలను పెంచడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు. జనసేనలో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తుకు కీలకమైనవని చెప్పవచ్చు. పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, రాజకీయ వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు, తమ బాధ్యతలను అర్థం చేసుకుని, పార్టీకి మేలు చేసే దిశగా కృషి చేయాలని పార్టీ వర్గాలు కోరుతున్నాయి. ఈ రాజకీయ పరిణామాలు, విశాఖలో జనసేన పార్టీకి కొత్త మార్గాలను చూపించగలవా? లేదా ఇది మరింత విభజనలకు దారితీస్తుందా లేదా అనేది చూడాలి మరి.

## భూమనపై చట్టపరమైన చర్యలు – హోం మంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారాలతో టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. టీటీడీ గోశాలలో 260 మంది సిబ్బంది గోసంరక్షణ చేస్తున్నారని గుర్తుచేశారు. 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కరుణాకరరెడ్డి టీటీడీ ఖజానాను దారిమళ్లించి కమిషన్లు కొట్టేశారని మంత్రి అనిత విమర్శించారు. తిరుమల కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చేందుకు కుట్రలు చేసింది భూమననే అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం : వైఎస్సార్సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు. అధికారం పోయేసరికి భూమన, ఆ పార్టీ నేతలు టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతపై పదే పదే వైఎస్సార్సీపీ చేసే విష ప్రచారాన్ని హిందువులు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో టీటీడీ చైర్మన్?గా పనిచేసిన భూమన కరుణాకర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. పవిత్రమైన తిరుమలలో అన్యమత ప్రచారం భూమన హయాంలోనే జరిగిందని గుర్తుచేశారు. టీటీడీలో గోవుల మరణాలంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం భూమన చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయ్యాక తిరుమలలో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దేవుడు చూస్తూ ఊరుకోడు : తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం మానుకోవాలని టీటీడీ పాలకమండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ హితవు పలికారు. టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్‌రెడ్డి చెప్పడం సరికాదన్నారు. కర్నూలు గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్లెల రాజశేఖర్ టీటీడీ గోశాలలో గత నాలుగు నెలల్లో వయసు మీరిన 25 ఆవులు మాత్రమే చనిపోయాయని స్పష్టం చేశారు. తిరుపతి గురించి తప్పుడు ప్రచారం చేస్తే దేవుడు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం లక్ష్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2లో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3లో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు. కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

## ఏపీలో ఠారెత్తిస్తోన్న ఎండలు నేడు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి చేరినట్టు వెల్లడించింది. గడచిన 24 గంటల్లో పల్నాడు జిల్లా రావిపాడులో 43.7ఔ%జ%, ప్రకాశం జిల్లా దరిమడుగులో బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43, తిరుపతి జిల్లా రేణిగుంటలో 42.8ఔ%జ%, తూర్పుగోదావరి జిల్లా చిన్నాయిగూడెంలో 42.6ఔ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైంది. ప్రకాశంలో 22 చోట్ల, బాపట్లలో 18, పల్నాడు 17, నెల్లూరు 13, ఎన్టీఆర్ 8, ఏలూరు 7, గుంటూరు 7, తిరుపతి 7, కృష్ణా జిల్లాల్లో 6 ప్రాంతాల్లో, తదితర జిల్లాల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 119 ప్రాంతాల్లో 41ఔ%జ% కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డ్ అయినట్లు ఏపీఎస్?డీఎంఏవెల్లడించింది. నేడు 30 మండలాల్లో తీవ్ర వడగాలులు, 67 మండలాల్లో వడగాలుల సూచన ఉన్నట్లు పేర్కొంది. శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాలు, విజయనగరం 11, పార్వతీపురం మన్యం 10, ఏలూరు జిల్లాలో భీమడోలు, ఎన్టీఆర్ జిల్లాలో జి.కొండూరు మండలాల్లో(30) తీవ్ర వడగాలులు, అలాగే 67 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. సోమవారం 12 మండలాల్లో తీవ్ర, 19 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉష్ణోగ్రతలు ఇలా: అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కడప జిల్లాలోని అట్లూరులో అత్యధికంగా 41.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఆ తర్వాత ప్రకాశం జిల్లాలోని గుంటుపల్లిలో 41.2 డిగ్రీలు, నంద్యాల జిల్లా దొర్నిపాడు, పల్నాడు జిల్లా రావిపాడు 40.9ఔ%జ%, నెల్లూరు జిల్లా అయ్యపరెడ్డిపాలెంలో 40.7ఔ%జ%, ఏలూరు జిల్లా కామవరపుకోట, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.6ఔ%జ%, బాపట్ల జిల్లా వల్లపల్లిలో 40.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా మరో 25 ప్రాంతాల్లోనూ 40ఔ%జ% పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వెల్లడించింది.

## మార్క్ శంకర్‌తో హైదరాబాద్ చేరుకున్న పవన్ కల్యాణ్?

మార్క్ శంకర్ కోలుకోవడంతో కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చిన పవన్

చిన్నకుమారుడి ఆరోగ్య పరిస్థితిపై 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ పోస్ట్

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, కుమారుడు మార్క్ శంకర్‌తో సింగపూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ నెల 8వ తేదీన మార్క్ శంకర్‌కు సింగపూర్?లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలికి, చేతులకు గాయాలయ్యాయి. అక్కడ కేకే మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రిలో మార్క్ శంకర్‌కు వైద్యం అందించారు. సింగపూర్?లోని రివర్ వ్యాలీ ప్రాంతంలోని టమాటో కుకింగ్ పాఠశాలలో అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే.

మార్క్ శంకర్?కు ఊపరితిత్తుల్లోకి దట్టమైన పొగ చేరడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?తో ఫోన్‌లో మాట్లాడి జరిగిన ఘటన గురించి తెలుసుకోవడంతో పాటు సింగపూర్‌లోని భారత హై కమిషనర్‌తో మాట్లాడారు. భారత హై కమిషనర్ కార్యాలయం నేరుగా మార్క్ శంకర్ వైద్య సేవలను పర్యవేక్షించింది. సింగపూర్ ఆసుపత్రిలో 5 రోజుల పాటు వైద్య సేవలు పొందిన తరువాత నిన్న అర్ధరాత్రి సింగపూర్ నుంచి పవన్ కల్యాణ్?, తన కుమారుడు మార్క్ శంకర్, సతీమణి అన్నా లెజినోవాతో పాటు హైదరాబాద్ చేరుకున్నారు.

మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉంది: ఇవాళ అన్నా లెజినోవా శ్రీనివాసుడికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుపతి వెళ్లనున్నారు. సోమవారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని తన కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదం నుంచి బయటపడినందుకు స్వామి వారికి మొక్కులు తీర్చుకోనున్నారు. చిన్నకుమారుడు మార్క్? శంకర్ ఆరోగ్య పరిస్థితిపై పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. మార్క్ శంకర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నాడని పవన్ కల్యాణ్ చెప్పారు.

## ఏపీ ప్రజలకు గుడ్? న్యూస్! - "నెరవేరనున్న పేదల సొంతింటి కల"

మొదటి పేజి తరువాయి



"రోజూ 15సిగరెట్లు, 6 పెగ్గులు ఎంత ప్రమాదమో వారికీ అంతే ప్రమాదం!" - హెచ్చరిస్తున్న పరిశోధనలు

### ఐదు లక్షల ఇళ్లకు అనుమతులు

గృహ సముదాయాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించి, గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సీఎం గతంలోనే ఆదేశించారు. 'పేదలకు మంచి ఇళ్లు కట్టించి ఇవ్వాలని సదుద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టింది. ఇతర దేశాల్లోనూ పలు నమూనాలు పరిశీలించి 2014-19 మధ్య టిడ్కో ఇళ్లను ప్రారంభించింది. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 గృహాలు మంజూరు చేయగా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఇళ్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. 4,54,706 ఇళ్లకు టెండర్లు పిలిచి, 300, 365, 430 చ.అడుగుల విస్తీర్ణం చొప్పున విభజించి, 3,13,832 ఇళ్ల పనుల్ని ప్రారంభించింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం తన వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందించగా మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి రూ.90 వేల చొప్పున ఖర్చు చేశారు. మొత్తం రూ.38 వేల కోట్లతో 7,01,481 గృహాల్ని పూర్తిచేసేలా అప్పట్లో ప్రణాళిక రూపొందించగా ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారిపోయి వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ చేపట్టిన ఇళ్లను గాలికొదిలేసిన నూతన ప్రభుత్వం పూర్తయిన ఇళ్లకు మాత్రం పార్టీ రంగులు వేసింది. దాదాపు 2.16 లక్షల గృహాలు మినహా మిగతావన్నీ రద్దు చేసి పేదల సొంతింటి కలపై నీళ్లు చల్లింది.

### కమిషనర్లకు ఆదేశాలు

తాజాగా కూటమి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయమై ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాంకర్ల నోటీసుల నేపథ్యంలో లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం వెంటనే నిధుల విడుదలకు ఆదేశించింది. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపది కన చర్యలు చేపడుతున్నారు.

### లబ్ధిదారుల పేరిట రుణాలు - ఇతరాలకు మళ్లింపు

జగన్ ప్రభుత్వం చేపట్టిన 2.16 లక్షల గృహాల్లో 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 77 వేల గృహాల్ని దాదాపు పూర్తిచేశామని మంత్రి నారాయణ వెల్లడించారు. మరో 64 వేల ఇళ్లు 50 - 75శాతం మేర పూర్తికాగా, ఇంకో 49 వేల గృహాలు 25 - 50శాతం వరకు, 1.20 లక్షల ఇళ్లు 25శాతం లోపు నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో నిర్మాణాలన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నా వైఎస్సార్సీపీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పారు. నిర్మాణాలు పునఃప్రారంభించాలంటే రూ.7,517 కోట్లు అవసరమని, పైగా జగన్ ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రుణాలు తీసుకొని ఇతర అవసరాలకు మళ్లించిందని పేర్కొన్నారు. రుణ మారిటోరియం గడువు పూర్తి కావడంతో బ్యాంకులు వాయిదాలు చెల్లించాలని లబ్ధిదారులపై ఒత్తిడి చేస్తున్నాయని, పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏలుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించడంతో పేదల బ్యాంకు ఖాతాలు ఎన్‌పీఏ కాకుండా రూ.102 కోట్ల విడుదలకు అంగీకరించారని వెల్లడించారు.

## మంగళగిరిలో జోరుగా అభివృద్ధి,

మొదటి పేజి తరువాయి



అమరావతి : భారతదేశంలోనే మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో అత్యాధునిక వసతులతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి మంత్రి నారా లోకేశ్ మరో మంత్రి కందుల దుర్గేష్?తో కలిసి భూమి పూజ చేశారు. ఆస్పత్రి నిర్మాణ నమూనాలను మంత్రులు పరిశీలించారు. గత ఎన్నికల సమయంలో మంగళగిరి వాసులకు అత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చానని దానిని నెరవేర్చబోతున్నందుకు సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. అన్ని రంగాలలో మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేంతవరకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అప్పుడు తాత – ఇప్పుడు మనవడు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంగళగిరి ప్రజలకు చిరకాల స్వప్నమైన 100 పడకల ఆస్పత్రికి మంత్రి లోకేశ్ నేడు భూమి పూజ చేశారు. అత్యాధునిక వసతులతో ఆస్పత్రిని కేవలం ఏడాది కాలంలోనే పూర్తిచేయనున్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం ఇదే నెలలో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మంగళగిరిలో 30 పడకల ఆస్పత్రికి భూమి పూజ చేశారు. మళ్లీ 40 ఏళ్ల తర్వాత ఆయన మనవడు లోకేశ్ 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంగళగిరి టిడ్కో నివాసాల వద్ద దివిస్ లేబరేటరీ ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకాన్ని లోకేశ్ ప్రారంభించారు. ఇళ్ల పట్టాల రూపంలో వెయ్యి కోట్ల ఆస్తి పంపిణీ: మరోవైపు మంత్రి నారా లోకేశ్ మంగళగిరిలో చేపట్టిన 'మన ఇల్లు - మన లోకేశ్' తొలిదశ కార్యక్రమం నేటితో పూర్తవుతుంది. దాదాపు 3 వేల మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ తొలిదశ కార్యక్రమాన్ని నేటితో పూర్తి చేయనున్నారు. ఇవాళ మొత్తంగా 832 మంది లబ్దిదారులు నారా లోకేశ్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టాలు అందుకోనున్నారు. నేటితో మొత్తం 3000 మంది లబ్దిదారులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయనున్నారు. లబ్దిదారులకు లోకేశ్ తన సొంత ఖర్చులతో బట్టలు, పసుపు కుంకుమ పెట్టి, భోజనాలు ఏర్పాటు చేసి ఉచితంగా పట్టాలు అందచేస్తున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా వెయ్యి కోట్ల ఆస్తిని ఇళ్ల పట్టాల రూపంలో పేదలకు పంపిణీ చేశామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరి ప్రజలు తనకిచ్చిన మెజారిటీతో విమర్శకులకు సౌండ్ లేకుండా పోయిందని దుయ్యబట్టారు. ఎప్పుడూ మంగళగిరేనా రాష్ట్రం మొత్తం తిరగాలని చంద్రబాబు సూచించారని వెల్లడించారు. మంగళగిరిలో తన పరువు కాపాడి గౌరవం పెంచిన వారికే తన తొలి ప్రాధాన్యమని నాన్నకు చెప్పానన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్?, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, నారాయణలతో గొడవడి మరీ మంగళగిరిలో పనులు చేయిస్తున్నానంటే అది ప్రజలు తనకిచ్చిన మెజారిటీనే కారణమని చెప్పారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా మంగళగిరికి అద్భుత అవకాశాలు ఉన్నాయని వివరించారు. దశాబ్దాల కల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయటాన్ని పవిత్రమైన రోజుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణ నిర్ణయం మంగళగిరి నుంచి ప్రారంభం కానుందని చెప్పారు. అనగానిపై లోకేశ్ ప్రశంసలు: రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఓ భోళా శంకరుడని, మంగళగిరిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి అనగాని చిత్తశుద్ధితో కృషి చేశారని కొనియాడారు. మంత్రి నారాయణ సౌజన్యంతో జూన్ నుంచి మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, విద్యుత్, గ్యాస్ సౌకర్యానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. చంద్రబాబు, లోకేశ్ పోటీపడుతున్నారు: పేదలకు ఉచిత ఇళ్ల పట్టాల పంపిణీ మంగళగిరిలో ప్రారంభమైన ఈ ప్రక్రియ రాష్ట్రమంతటా అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. తనను గెలిపించిన ప్రజలకు చిత్తశుద్ధితో పనిచేయాలనే తపనకు లోకేశ్ నిదర్శనమన్నారు. జీవో వచ్చిన తర్వాత కూడా బెత్తం పట్టుకున్న మాస్టర్ మాదిరి వెంటపడి మరీ కార్యక్రమం నిర్వహణకు శ్రీకారం చుట్టారని చెప్పారు. కుప్పం వర్సెస్ మంగళగిరి అన్నట్లుగా చంద్రబాబు, లోకేశ్ తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం పోటీ పడుతున్నారని ప్రశంసించారు.

## మెదక్ జిల్లా నుంచి టార్గెట్ లక్ష మంది.. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై హరీష్ రావు

మొదటి పేజి తరువాయి



కానీ ఈ సభ ఎంతో ప్రతిష్టాత్మకమైందని అందుకు ప్రతి కార్యకర్త సమయానికి ప్రాంగణానికి చేరుకొని కేసీఆర్ స్పీచ్ విని జై తెలంగాణ అన్న తర్వాతనే అక్కడి నుండి ఇంటికి చేరుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగిన ఉద్యమకారులమని అదే క్రమశిక్షణతో సభకు చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో విద్యార్థి, యువత, కుల సంఘాల వారిని కలిసి రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాటవేసిన ప్రతీ అంశంపై చర్చ పెట్టాలన్నారు. ఎంత స్పీడుగా కాంగ్రెస్ గెలిచిందో అంతే స్పీడుగా అవుట్ అయిందని ఎప్పుడు ఎలక్షన్లు పెట్టినా మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### కుదవ పెడదామన్నా పైసా పుట్టని పరిస్థితి..

రేవంత్ రెడ్డి రాకతో మార్కెట్‌లో రూపాయి దొరుకుతలేదని అన్ని వర్గాల వ్యాపారాలకు దెబ్బపడిందని ఎవరిని కదిలించినా పరేషాన్‌లో ఉన్నారన్నారు. కొడుకో, కూతురుకో పెళ్లి చేద్దామంటే ఉన్న ఇల్లు కుదవ పెడదామన్నా ఎక్కడ పైసా పుట్టని పరిస్థితి ఉందన్నారు. ప్రజలు రేవంత్ పాలనపై విసిగిపోయారని గజ్వేల్‌లో 20 వేల మందికి ఇంకా రుణమాఫీ కాలేదన్నారు. చిన్నకోడూర్ మండలంలో 5100 మందికి రుణమాఫీ అయితే 7300 మందికి రుణమాఫీ కాలేదన్నారు. గ్రామాల్లో కేసీఆర్ హయాంలో ప్రతీ కులానికి కమ్యూనిటీ హాల్‌లో నిర్మాణం చేపట్టామని అందరినీ కలిసి సభకు తీసుకురావాలన్నారు. జూన్, జూలైలో స్థానిక సంస్థలకు ఎన్నికలు రాబోతాయని ఈ సభకు వచ్చిన వారు కేసీఆర్ ప్రసంగం వింటే అంతే ఉత్సాహంతో పని చేస్తారన్నారు. నియోజకవర్గం నుండి 15 వేల మంది టార్గెట్ అయితే అంతకుమించి సభకు ప్రజలను తరలించాలన్నారు. మహిళలను ఇబ్బంది పెట్టొద్దని వచ్చే కొద్ది మంది కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### భవిష్యత్ గజ్వేల్‌దే..

ఏమి కోల్పోయామో ప్రజలకు అర్థమైందని ఎవరూ దిగులు పడద్దని భవిష్యత్ గజ్వేల్‌దే అన్నారు. స్థానిక ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లో మనమే గెలుస్తామని బీజేపీకి ఒక్క సీటు వచ్చే పరిస్థితి లేదన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ హయాంలో ఇల్లు, దుకాణాలు కిరాయికి దొరికేవి కావని ఇప్పుడు ఎటు చూసినా ఇండ్లు దుకాణాలకు టూ లెట్ బోర్డులు కనిపిస్తున్నాయని అన్ని వర్గాల ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విసిగిపోయారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్ సర్కార్ అబద్ధాలతో కాలం గడుపుతుందన్నారు. అన్ని వర్గాల పిల్లలను దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం వరంగల్ సభకు సంబంధించిన కరపత్రాలను హరీష్ రావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి, రవీందర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు దేవి రవీందర్, శేఖర్ గౌడ్, జైపాల్ రెడ్డి, యాదగిరి మండలాల పార్టీ అధ్యక్షులు బెండ మధు కరుణాకర్ రెడ్డి, నవాజ్ మీరా, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పేరుతో పేదల్ని మోసం చేస్తున్నారు: ఎమ్మెల్యే హరీశ్ రావు..



దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అధ్వానంగా మారింది. జాకీలు పెట్టి లేపినా లేచే పరిస్థితిలో ఆ పార్టీ లేదు. తెలంగాణలో ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్?గా ఓడిపోయింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తర్వాత ప్రభుత్వ ఆస్తులు అమ్ముకోవడానికి, కుదవపెట్టడానికి వీలులేకుండా పోయింది. రేవంత్ పాలనపై ప్రజలు విసిగిపోయారు. వ్యాపారాలు నడవడం పేదని వ్యాపారులు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇళ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నారు. దేవుడిపై ఒట్టు పెట్టి ఆయన్నే మోసం చేసిన వ్యక్తి రేవంత్.

### భూముల తనఖా నిజం కాదా..?

రుణమాఫీ విషయంలోనూ రైతులను కాంగ్రెస్ మోసగించింది. ఓ మండలంలో 5,100 మందికి రుణమాఫీ అయితే మరో 7,300 మందికి కాలేదు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలోనూ రైతు బంధు ఇచ్చారు. కానీ, రూ.14వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్. రైతులు చెట్లు నరికితే కేసులు పెట్టినప్పుడు మరి 400 ఎకరాల్లో చెట్లు నరికిన రేవంత్ రెడ్డిపై పెట్టరా?. కంచె గచ్చిబౌలి భూములు 400 ఎకరాలను కుదవపెట్టి ముఖ్యమంత్రి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చారు. రూ.170 కోట్ల లంచం ఇచ్చి మరీ అప్పులు తెచ్చారు. ప్రశ్నిస్తే భూములు తనఖా పెట్టలేదని బుకాయిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టా. త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయి. నాటి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లిస్తే.. నేటి ప్రభుత్వం వారిని ఇబ్బందులు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరు.

### ఎంతో ప్రత్యేకం..

ఈనెల 27 వరంగల్ సభను విజయవంతం చేయాలి. ఎన్నికల వేళ తప్ప పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ పెద్ద మీటింగ్?లు పెట్టలేదు. ప్రస్తుతం నిర్వహించే వరంగల్ సభ ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఈ సమావేశానికి ప్రతి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి లక్ష మంది హాజరు కావాలి. నాయకులు సమావేశానికి కార్లలో రాకుండా కార్యకర్తలతో బస్సుల్లోనే రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటి వరకూ సురక్షితంగా చేర్చే బాధ్యత వారిదే. మహిళా కార్యకర్తలు, నాయకురాళ్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. ఈ సభ ఎంతో ప్రత్యేకమని" చెప్పారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 14 - 04 - 2025

# బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త



బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త, ఆ కాలంలో అంటరానివారిగా పరిగణించబడే దళిత సమాజం యొక్క హక్కుల కోసం పోరాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ మహిళల హక్కులు మరియు కార్మికుల హక్కుల కోసం కూడా వాదించారు. స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయ, న్యాయ మంత్రిగా గుర్తింపు పొందిన అంబేద్కర్, భారత గణతంత్ర భావనను నిర్మించడంలో చేసిన కృషి అపారమైనది. దేశానికి ఆయన ఎనలేని కృషి చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో 1891 ఏప్రిల్ 14వ తేదీన చివరి సంతానం (14వ) సంతానంగా జన్మించారు. తండ్రి సుబేదార్ రామ్‌జీ మాలోజీ సక్పాల్, అతను బ్రిటిష్ సైన్యంలో పనిచేశారు. బీఆర్ అంబేద్కర్ తండ్రి సెయింట్ కబీర్ అనుచరుడు. అతని తండ్రి పదవీ విరమణ చేసినప్పుడు అంబేద్కర్‌కు దాదాపు రెండు సంవత్సరాలు మాత్రమే. అతనికి ఆరేళ్ల వయసులో తల్లి చనిపోయింది. అనంతరం అతని అత్త ఆయనను పెంచింది.అంబేద్కర్ సతారాలో పాఠశాల విద్యను పూర్తి చేశారు. బాబాసాహెబ్ ప్రాథమిక విద్యాభ్యాసం బొంబాయిలో పూర్తయింది. మెట్రిక్యులేషన్ తర్వాత చిన్న వయసులోనే 1906లో వివాహం చేసుకున్నారు. దాదాపు 15 సంవత్సరాల వయసులో తొమ్మిదేళ్ల బాలిక అయిన రమాబాయిని వివాహం చేసుకున్నారు. ఆ సమయంలో అమలులో ఉన్న ఆచారం ప్రకారం తల్లిదండ్రులు ఈ వివాహాన్ని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక బరోడా ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. తదుపరి చదువుల కోసం లండన్ వెళ్లారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించడానికి గ్రేస్ ఇన్‌లో చేరారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీని పూర్తి చేశారు. జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో కొంతకాలం చదువుకున్నారు. అనంతరం 1924లో ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఒక సంఘాన్ని ప్రారంభించారు. దీనికి సర్ చిమన్‌లాల్ సెతల్వాడ్ అధ్యక్షుడిగా, డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. విద్యను వ్యాప్తి చేయడం, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, అణగారిన వర్గాల వివక్షను దూరం చేయడం ఈ సంఘం ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. ఈ నేపథ్యంలోనే అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి బహిష్కృత్ భారత్ వార్తాపత్రిక 1927 ఏప్రిల్ 3న ప్రారంభించారు.

**మహద్ సత్యాగ్రహం**

అంబేద్కర్ గారు మహద్ సత్యాగ్రహాన్ని దళిత ఉద్యమానికి పునాది సంఘటనగా ప్రశంసించారు, ఇది కుల వ్యవస్థను సమిష్టిగా ప్రతిఘటించడం లేదా తిరస్కరించడం మరియు మానవ హక్కులను నొక్కిచెప్పడాన్ని సూచిస్తుంది. చావ్దార్ టేల్ (సరస్సు) సత్యాగ్రహం అని కూడా పిలువబడే మహద్ సత్యాగ్రహాన్ని బిఆర్ అంబేద్కర్ 1927 మార్చి 20 న మహారాష్ట్రలోని రాయ్ఘ్ జిల్లాలోని మహద్లో నడిపించారు. పబ్లిక్ ట్యాంక్ నుండి నీటిని ఉపయోగించుకునే అంటరానివారి హక్కును నిర్ధారించడం దీని లక్ష్యం. భారతీయ సమాజంలో అంటరానివారు (దళితులు) వేరు చేయబడ్డారు మరియు అగ్రకులాలు ఉపయోగించే ప్రజా నీటి వనరులు మరియు రోడ్లను ఉపయోగించకుండా నిషేధించబడ్డారు. 1923 ఆగస్టులో, బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ నిర్వహణ స్థలాలను అణగారిన తరగతులు ఉపయోగించుకోవడానికి అనుమతిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది, కానీ అది హిందు అగ్రవర్ణాల నుండి తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంది. జనవరి 1924 లో, మహద్ తన మునిసిపల్ కౌన్సిల్లో ఈ చట్టాన్ని అమలు చేయడానికి ఒక తీర్మానాన్ని ఆమోదించింది కానీ నిరసనల కారణంగా దానిని అమలు చేయడంలో విఫలమైంది. 1927లో, అంబేద్కర్ బహిరంగ ప్రదేశాల్లో నీటిని ఉపయోగించుకునే అంటరానివారి హక్కులను నిలబెట్టడానికి సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ ఆ ట్యాంక్ నుండి నీరు తాగాడు, తరువాత వేలాది మంది అంటరానివారు వచ్చారు. ఆ సందర్భంలో అంబేద్కర్ గారు దళిత స్త్రీలు అంటరానితనం మరియు ఆచారాలను విడిచిపెట్టి, ఉన్నత కుల స్త్రీల వలె చీరలు ధరించమని ప్రోత్సహించాడు, వారు కూడా వాటిని స్వీకరించారు. అదే సందర్భంలో అంబేద్కర్ హిందూ ఆలయంలోకి ప్రవేశించబోతున్నారనే పుకార్లతో అల్లర్లు చెలరేగాయి. మరియు కొంతమంది అగ్రకుల హిందువులు అంటరాని వారు ఆ ట్యాంక్ నుండి నీరు తీసుకోవడం వలన చెరువు కలుషితమైందని ఆ చెరువును గోమూత్రం మరియు ఆవు పేడతో శుద్ధి చేశారు. గోమూత్రం మరియు ఆవుపేడతో కూడిన 108 కుండలను బ్రాహ్మణులు మంత్రాలు పటిస్తుండగా ట్యాంకులో పోచారం. ఆ తర్వాత ట్యాంక్ లోని నీటిని అగ్రకుల హిందువులు ఉపయోగించుకోవచ్చని ప్రకటించారు. అదే సందర్భంలో అంబేద్కర్ డిసెంబర్ 1927లో మహద్లో రెండవ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేశాడు కానీ అగ్రకుల హిందువులు ఆ ట్యాంకును ప్రైవేటు ఆస్తిగా పేర్కొంటూ అంబేద్కర్ గారి పైన్ అక్రమ కేసు పెట్టారు. ఈ కేసు కారణంగా అతను తన సత్యాగ్రహాన్ని కొనసాగించలేకపోయారు. 1937 డిసెంబర్ 25న, బొంబాయి హైకోర్టు అంటరానివారికి ట్యాంక్ నుండి నీటిని ఉపయోగించుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చింది . 1940 మార్చి 19న, అంబేద్కర్ సత్యాగ్రహాన్ని సాధికారిక దినోత్సవం గా జరుపుకోవాడానికి మహదులో ఒక ర్యాలీని ఏర్పాటు చేశారు.

**మనుస్మృతి దహనం:**

డిసెంబర్ 25, 1927న, బాబాసాహెబ్ అంబేద్కర్ మనుస్మృతిని మతపరమైన ప్రాతిపదికన అస్పృశ్యతను తిరస్కరించడానికి చిహ్నంగా తగలబెట్టారు. ఈ కార్యక్రమానికి ముందు బాబాసాహెబ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, “ అసమానతలో పుట్టిన ప్రాచీన హిందూ గ్రంథాల అధికారాన్ని నాశనం చేద్దాం. మతం మరియు బానిసత్వం ఒకదానికొకటి అనుకూలంగా లేవు “ అని అన్నారు. తన ప్రసంగం తర్వాత, అతని సహచరుడు బాపుసాహెబ్ సహస్రబుద్ధే, “ నేను బ్రాహ్మణుడిగా జన్మించినప్పటికీ, మనుస్మృతి సిద్ధాంతాలను నేను ఖండిస్తున్నాను. ఇది మతానికి కాదు, అసమానత, క్రూరత్వం మరియు అన్యాయానికి చిహ్నం. తరతరాలుగా బాధలకు కారణమైన మనుస్మృతిని బహిరంగంగా తగలబెట్టాలని నేను ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

**మనుస్మృతి సూచించిన కొన్ని విషయాలను చూస్తే.**

1. స్త్రీ స్వతంత్రంగా జీవించలేని స్థితిలో ఉండటం వలన, ఆమెను బాల్యంలో తండ్రి సంరక్షణలో, భార్యగా భర్త సంరక్షణలో, భార్యగా కొడుకు సంరక్షణలో ఉంచాలి.
2. భార్యలపై పూర్తి నియంత్రణను కలిగి ఉండటం భర్తల విధి. శారీరకంగా బలహీనమైన భర్తలు కూడా తమ భార్యలను నియంత్రించడానికి కృషి చేయాలి.
3. నామకర్మ మరియు జాతకకర్మలు చేసేటప్పుడు , స్త్రీలు వేద మంత్రాలను పఠించకూడదు, ఎందుకంటే స్త్రీలకు బలం మరియు వేద గ్రంథాల జ్ఞానం లేదు. స్త్రీలు అపవిత్రులు మరియు అబద్ధాన్ని సూచిస్తారు.
4. మద్యం సేవించడం, దుష్టులతో సహవాసం చేయడం, భర్త నుండి విడిపోవడం, తిరగడం, అనవసరంగా గంటలు నిద్రపోవడం మరియు నివసించడం స్త్రీకి ఉండే ఆరు లోపాలు. మరియు తన గొప్పతనాన్ని లేదా తన బంధువులను చూసి గర్వించే స్త్రీ, తన భర్త పట్ల తన విధిని ఉల్లంఘించినట్లయితే, రాజు ఆమెను బహిరంగ ప్రదేశంలో కుక్కల ముందు విసిరే ఏర్పాటు చేస్తాడు.
5. బ్రాహ్మణ పురుషులు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్ర స్త్రీలను కూడా వివాహం చేసుకోవచ్చు కానీ శూద్ర పురుషులు శూద్ర స్త్రీలను మాత్రమే వివాహం చేసుకోవచ్చు.
6. ఒక స్త్రీ ఉన్నత కులానికి చెందిన పురుషుడితో లైంగిక సంబంధం కలిగి ఉంటే, ఆ చర్య శిక్షార్హమైనది కాదు. కానీ దీనికి విరుద్ధంగా, ఒక స్త్రీ తక్కువ కులానికి చెందిన పురుషుడితో లైంగిక సంబంధం కలిగి ఉంటే, ఆమెను శిక్షించి ఒంటరిగా ఉంచాలి.
7. ఒక తక్కువ కులానికి చెందిన పురుషుడు ఉన్నత కులానికి చెందిన స్త్రీతో లైంగిక సంబంధం కలిగి ఉంటే, ఆ వ్యక్తికి మరణశిక్ష విధించబడుతుంది. మరియు ఒక వ్యక్తి తన సొంత కులానికి చెందిన స్త్రీలతో తన శారీరక కోరికను తీర్చుకుంటే, ఆ స్త్రీ విశ్వాసానికి పరిహారం చెల్లించమని అతన్ని అడగాలి.
8. పురుషులు సద్గుణం లోపించవచ్చు, లైంగిక వికృతులు కావచ్చు, అనైతికంగా ఉండవచ్చు మరియు ఎటువంటి మంచి లక్షణాలు లేకుండా ఉండవచ్చు, అయినప్పటికీ స్త్రీలు నిరంతరం తమ భర్తలను పూజిస్తూ, సేవ చేస్తూ ఉండాలి.

మనుస్మృతి దహన్ దివస్‌ని స్త్రీ ముక్తి దివస్‌గా కూడా జరుపుకోవడంలో ఆశ్చర్యం లేదు అని అభిప్రాయపడ్డారు.

మనుస్మృతి చట్టాలలో దళితుల పట్ల జరిగిన క్రూరమైన అన్యాయం మహారాష్ట్రలోని పేష్వా పాలనలో కనిపిస్తుంది. వారు మనుస్మృతిలోని చాలా చట్టాలను అమలు చేశారు . దళితులు నగరంలోకి ప్రవేశించినప్పుడు, వారి పాదముద్రలు దారిని కలుషితం చేయకుండా ఉండటానికి వారి వీపుకు చీపురు కర్రను కట్టుకోవాల్సి వచ్చింది. వారి ఉమ్మిని కుండలో మోసుకెళ్లడానికి వారి మెడలో ఒక కుండను పెట్టుకోవలసి వచ్చింది. వారికి ఎటువంటి ఆయుధాలు పట్టుకోవడానికి అనుమతి లేదు మరియు విద్యను పూర్తిగా నిషేధించారు. ఈ ఆంక్షలను పాటించకపోతే దళితులను చంపేవారు.

1947 ఆగస్టు 15న దేశం బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొందినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను మొదటి న్యాయ మంత్రిగా ఆహ్వానించింది. 1947 ఆగస్టు 29న ఆయనను రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా నియమించారు.

ఆయన దేశానికి కొత్త రాజ్యాంగాన్ని రూపొందించారు. రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26న కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించింది. ఆయన ఆర్థికవేత్త కావడంతో, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించడంలో ఆయన చేసిన కృషి అపారమైనది, ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఆయన మూడు పుస్తకాలను రచించారు: “ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపాయి: ఇట్స్ ఆరిజిన్ అండ్ ఇట్స్ సొల్యూషన్”, “అడ్మినిస్ట్రేషన్ అండ్ ఫైనాన్స్ ఆఫ్ ఈస్ట్ ఇండియా కంపెనీ” మరియు “ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా”.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆర్థికవేత్త కావడంతో, భారత ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించారు. వ్యవసాయ రంగం మరియు పారిశ్రామిక కార్యకలాపాల వృద్ధికి ప్రజలు ఆయనచే ప్రేరేపించబడ్డారు. మెరుగైన విద్య మరియు సమాజ ఆరోగ్యం కోసం కూడా ఆయన ప్రజలను ప్రేరేపించారు. కానీ 1951లో కశ్మీర్ సమస్య, భారత విదేశాంగ విధానం, హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాని నెహ్రూ విధానంతో విభేదాలు వ్యక్తం చేస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

**అంబేద్కర్ బౌద్ధ మత స్వీకరణ**

బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న హిందూ మతాన్ని విడిచిపెట్టి బౌద్ధమతాన్ని స్వీకరించారు. దీనికి ఒక కారణం ఏమిటంటే, హిందూమతంలోని వర్ణాశ్రమ ధర్మం మరియు హిందూ మతంలోని కుల వ్యవస్థ అది నిన్న కులాలపై చేస్తున్న దాడి, తీవ్రమైన అన్యాయం, అంటరానితనం మరియు అసమానతలతో విసిగిపోయి బౌద్ధమతాన్ని అంగీకరించారని చెబుతారు. దీనికి ముందు, అతను హిందూ మతాన్ని సంస్కరించడానికి చాలా ప్రయత్నాలు చేసినప్పటికీ చివరికి హిందూ మతంలో ఎటువంటి ప్రాథమిక మార్పులు జరగవని అంబేద్కర్ గారు భావించారు. కనీసం మార్పు అనేది ఊహల్లో కూడా జరగని పనిగా భావించారు. ఊహించిన పనిగా భావించారు. 1936లో ఆయన రాసిన ‘కుల నిర్మూలన’ అనే వ్యాసంలో ఆయన ఆలోచన స్పష్టంగా అర్థమవుతున్నది. 1935 అక్టోబర్ 13న యోలాలో ఆయన ఇలా అన్నారు, ‘నేను హిందువుగా పుట్టాను కానీ నేను హిందువుగా చనిపోను, నేను ఏ మతంలో పుట్టాలి అనేది నా నిర్ణయం కాదు, కాని ఏ మతంలో చనిపోవాలో అది నా నిర్ణయం అని వివరించారు.అంబేద్కర్ ఈ నిర్ణయం తీసుకోవడానికి ఇదొక్కటే కారణం కాదు, అతను హిందూ మతాన్ని విడిచిపెట్టడం వెనుక సానుకూల కారణాలు ఉన్నాయి. ఆయన రెండవ కారణం బౌద్ధమతాన్ని కమ్యూనిజానికి ప్రత్యామ్నాయంగా చూపించడం. ఆ రోజుల్లో కమ్యూనిజం విసిరిన సవాలు కారణంగా మతం ఉనికి ప్రమాదంలో ఉందని అతను గమనించాడు. అయితే మతం లేకుండా మానవ పని ముందుకు సాగదు. అందువల్ల, అతనికి తర్కం మరియు నైతికతపై ఆధారపడిన మతం అవసరం మరియు అలాంటి మతం బౌద్ధమతం మాత్రమే. అయితే దీనికి ఆయన స్పందిస్తూ, బౌద్ధమతం మూడు సూత్రాలను ప్రబోధిస్తున్నది. కాబట్టి నేను దానిని ఎంచుకుంటున్నానని అన్నారు, వీటిని మరే ఇతర మతం అందించదు. బౌద్ధమతం జ్ఞానాన్ని, కరుణను ప్రసాదిస్తుంది మరియు సమానత్వ సందేశాన్ని ఇస్తుంది. ప్రజ్ఞ అంటే మూఢనమ్మకాలకు మరియు అతీంద్రియ శక్తులకు వ్యతిరేకంగా అర్థం చేసుకోవడం. కరుణ అంటే బాధపడేవారి పట్ల ప్రేమ మరియు సానుభూతి. కులం, మతం, జాతి మరియు లింగం ఆధారంగా కృత్రిమ విభజనలతో సంబంధం లేకుండా మానవ సమానత్వంపై నమ్మకం యొక్క సూత్రమే సమానత్వం. ప్రపంచంలో మంచి మరియు సంతోషకరమైన జీవితానికి ఈ మూడు విషయాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు, అందుకే బౌద్ధని స్వీకరిస్తున్నట్లు వివరణ ఇచ్చారు.భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని.. ఆయన భావాలకు మరణం లేదని ఇప్పుడు ప్రతి నోటా వినిపిస్తున్న మాట.

ధర్మపాల్ ,న్యాయవాది ,8096572025.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత ప్రజాస్వామిక చరిత్రలో అద్భుత శిల్పి



**తెలంగాణ సేన న్యూస్,: ఏప్రిల్13 :** బైంసా మనం భారతరత్న డాక్టర్ బీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ గారి 134వ జయంతిని జరుపుకుంటున్నాము. ఆయన జీవితమే ఒక చరిత్ర, ఆయన ఆలోచనలు ఒక ఆధునిక భారత నిర్మాణానికి మూలస్తంభాలు. స్వాతంత్ర్య అనంతరం భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్, కేవలం న్యాయవాది, రచయిత మాత్రమే కాకుండా, సమాజ శోధకుడు, పునర్నిర్మాత కూడా.

**విద్యార్థుల్లో విశిష్టత**

1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మౌ పట్టణంలో జన్మించిన డాక్టర్ అంబేద్కర్, అనేక కుల వివక్షలు ఎదుర్కొంటూ చదువు మీద అపారమైన ఆసక్తితో ముందడుగు వేశారు. కొలంబియా విశ్వవిద్యాలయం (అమెరికా) మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (ఇంగ్లండ్) నుండి ఆయన పీహెచ్‌డీ మరియు డీఎస్‌సీ పట్టాలు సాధించారు. ఆయన విద్యాభ్యాసం ఎంత ప్రగాఢమైనదో చెప్పడానికి “ఒక ఎనిమిదేళ్ల కోర్సును రెండున్నరేళ్లలో పూర్తి చేశారు” అనే మాట చాలదు.

**భారత రాజ్యాంగ శిల్పి**

1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, దేశానికి ఒక స్థిరమైన ప్రజాస్వామిక రాజ్యాంగం అవసరం ఉండగా, రాజ్యాంగ రచనా కమిటీలో చైర్మన్‌గా అంబేద్కర్ బాధ్యతను స్వీకరించారు. మూడు సంవత్సరాలు విస్తృత చర్చల ద్వారా రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా నిలిచింది. ఇందులో మౌలిక హక్కులు, సమానత్వం, లౌకికత, స్వేచ్ఛ వంటి అంశాలకు ప్రధాన స్థానం ఇచ్చారు.

**సామాజిక సమానత్వానికి పోరాటం**

అంబేద్కర్ జీవితపు ప్రధాన లక్ష్యం – భారత దేశాన్ని కుల వివక్షల నుండి విముక్తి చేయడం. ‘అంటరానితనం’ అనే మానవత్వ విరుద్ధపు వ్యవస్థను నిర్మూలించడానికై ఆయన్ని ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. 1932లో మహాత్మా గాంధీతో కలిసి పొఒ్నటీ ప్యాక్ట్‌కి వచ్చిన ఆయన, దళితులకు ప్రత్యేక రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాధించేందుకు కృషి చేశారు.

**మత మార్పిడి – బౌద్ధ ధమ్మ స్వీకారం**

1956లో, బ్రాహ్మణాత్మక సామాజిక వ్యతిరేకతలకు ప్రతిస్పందనగా డాక్టర్ అంబేద్కర్ తన అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. ఇది ఒక క్రాంతికారి చర్యగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. బుద్ధుని ధర్మాన్ని తన నూతన దారిగా స్వీకరించి, మానవతా విలువలకు కట్టుబడి ఉన్న ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

**అంబేద్కర్ వారసత్వం**

డాక్టర్ అంబేద్కర్ సేవలకు గుర్తింపుగా 1990లో భారతరత్న పురస్కారం ప్రదానం చేయబడింది. నేటికీ ఆయన రచనలు ం “ది బుద్ధా అండ్ హిస్ ధర్మ”, “అన్హిలేషన్ ఆఫ్ కాస్ట్”, “వెయిటింగ్ ఫర్ ఎ వీసా” ం దేశంలోని నూతన తరం మేధావులకు ప్రేరణగా నిలుస్తున్నాయి.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితానికి ప్రతి పేజీ సమానత్వానికి, న్యాయానికి, స్వేచ్ఛకు మార్గదర్శిని. ఆయన చూపిన మార్గం ఆధునిక భారత దేశ ప్రజలకు వెలుగురాతి. ఈ జయంతి సందర్భంగా, ఆయన భావజాలాన్ని మన జీవితాల్లో, సమాజంలో, వ్యవస్థల్లో నూతనంగా ఆచరిస్తూ ముందుకు సాగాలి.

వాడేకర్ లక్ష్మణ్, ఆనంధిత ఫౌండేషన్ నిర్మల్.



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా. భీంరావ్ రామజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముధోల్ నియోజకవర్గంలోని అధికారులకు, అనధికారులకు, శ్రేయోభిలాషులకు, బంధు మిత్రులకు మరియు ప్రియ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు.అంబేద్కర్ ఆశయాలు మనమందరం అనుసరిస్తూ, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడుకుందాం.

**జాడే అమితా**
**చించాల సెక్రటరీ (ఈ ఓ )**

# గజ్వేల్ లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

వీర హనుమాన్ విజయ యాత్ర సాంగ్ సిడి ఆవిష్కరణ





**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర దేవాలయం వద్ద రాజు చీరాల రాసిన హనుమాన్ జయంతి వీర హనుమాన్ విజయ యాత్ర సాంగ్ సిడిని ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ ముందుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అవకాశం కల్పించిన వారికి ధన్యవాదాలు అని అన్నారు. గజ్వేల్ బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, హైందవ సోదరుల అధ్వర్యంలో రామాలయం నుండి ప్రారంభమైన హనుమాన్ విజయ శోభాయాత్ర పుర వీధులు గుండా, సంతోషిమాత ఆలయం వరకు నిర్వహించారు. శోభా యాత్రలో పలువురు మజ్జిగ, మంచి నీరు, పులిహోర పంపిణీ చేశారు. ఈ హనుమన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో అధిక సంఖ్యలో హైందవ హిందూ సోదరులు, మహిళా భక్తులు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. వీర హనుమాన్ విజయ శోభాయాత్ర కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

# బస్వాపురం ఆదర్శ గ్రామము గా ఎంపిక చేయాలి

**భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందని రైతుల కోసం పోరాటం చేస్తాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్**





**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 13 :** బస్వాపురం ను ఆదర్శవంత గ్రామంగా ప్రకటించి, భూములు కోల్పోయిన రైతులకు ఇంటికో ఉద్యోగం,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) బస్వాపురం 8 వ శాఖ మహాసభ ,రాసాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై శ్రీరాములు మాట్లాడుతూ, రిజర్వాయర్ రాష్ట్రంలోనే అతి పెద్దది అని ,గ్రామ శివారులో నిర్మాణం చేయడంతో సుమారు 5000 పై చిలుకు ఎకరాల భూమిని రిజర్వాయర్ కు గ్రామ రైతులు ఇవ్వడం వలన నిర్మాణం జరిగిందని, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఎలాంటి సహకారం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.భూములకు సరైన ధర ఇవ్వలేదని ఇప్పటికీ నష్టపరిహారం రాని రైతులు చాలా మంది ఉన్నారని వారికోసం ఆందోళన నిర్వహిస్తున్నారని హెచ్చరించారు.ఇంత పెద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించిన గ్రామానికి ప్రజలకు ఎలాంటి సహకారం ప్రభుత్వాల నుండి అందలేదు అన్నారు.పి ఎల్ ఆర్ కాంట్రాక్టర్ గ్రామ ప్రజలు రిజర్వాయర్ సమీపంలో వారి అవసరాలకు వెళితే పై వారలకు ఫిర్యాదులు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాంట్రాక్టు అగ్రి మెంటును పునర్ పరిశీలించి రిజర్వాయర్ ను ప్రభుత్వం స్వాధీన పరచు కోవాలని కోరారు.మిగిలిన పనులు ప్రభుత్వమే పూర్తి పూర్తిచేయాలని తెలిపారు.మహాసభ అనంతరం నూతన కార్యదర్శిగా ముదిగొండ తాగూర్ ,సహాయ కార్యదర్శిగా ముసునూరు చంద్రశేఖర్, కమిటీ సభ్యులుగా ముదిగొండ బసవయ్య, ఉడత రాఘవులు, పిట్టల లావణ్య, చిక్క బిక్షపతి, రాసాల పెంటయ్య ను మహాసభ ఏకగ్రీవంగా ఎందుకు ఉన్నట్లు ప్రకటించారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, నాయకులు నోముల ఐలయ్య, మద్రి నర్సయ్య, మచ్చ వెంకటయ్య, వద్రె ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు లో వడగండ్ల వాన దెబ్బతిన్న పంటలు తోటలు



**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 13 :** ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం,వడగళ్ల వాన కు తోటలు పంటలు దెబ్బతిన్నాయి. భారీ వడ గండ్ల వర్షానికి ఈదురు గాలులకు ధాన్యము రాలిపోయింది అని రైతులు లబో డిభో మంటున్నారు.ప్రభుత్వం ,సంబంధిత యంత్రాంగం తక్షణమే నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బడ్జెట్ లో రైతుల కోసం ఎక్కువ ఖర్చు పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్

**చైర్మన్ గా ఉప్పు వెంకటయ్య ,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం లో ఎంపీ చామల**




**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 13 :** రాష్ట్ర బడ్జెట్ లో రైతుల కోసం, అత్యంత ఎక్కువ ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి, నకరికల్ ఎమ్మెల్యేలు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి , వేముల వీరేశం పాల్గొన్నారు.సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి లక్షల కోట్లు రూపాయలు అప్పులు చేసింది అన్నారు. మన ప్రభుత్వం వచ్చి అప్పులు తీరుస్తూ ,ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, ఒక్కొక్కటి సంక్షేమ పథకాలు అమలు పరుస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే పేద ప్రజల కోసం ఉచిత సన్నబియ్యం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,2 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు పరుస్తున్నామన్నారు. మనం ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రచారం విస్తృతంగా చేపట్టాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పది సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని దోపిడీ చేసి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయని వారు మన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని దీనిని మన కార్యకర్తలు తిప్పి కొట్టాలని కోరారు. చౌటుప్పల్ లో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే విధంగా పార్లమెంటులో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మొదటి నుంచి సామాన్య కార్యకర్తగా పనిచేసిన నేను అధిష్టానం డైరెక్టుగా ఎంపీ టికెట్ ఇస్తే నన్ను గెలిపించింది మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యే అని సభ దృష్టికి తీసుకువచ్చారు. మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల ప్రపంచ స్థాయి ఎన్నికలు గా గుర్తింపు తో రాజగోపాల్ రెడ్డి వాళ్ళనే వచ్చాయి అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రాజగోపాల్ రెడ్డి పాత్ర ముఖ్యమైనది అన్నారు. అధిష్టానం రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉప్పు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు 15 మంది పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రైతులు అధికారులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో కార్యక్రమం



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పిలుపు మేరకు గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ బిజెపి నాయకులు బుద్ధ మహేందర్ అజిత్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు తిగుల యాదగిరి బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ పోచమైన సురేష్ పనగంటి కరుణాకర్ రెడ్డి కుంటి బొక్కల శ్రీకాంత్ గౌడ్, చంద్రారెడ్డి, లింగంపల్లి వేణు గౌడ్, నాయకులు కర్ణ ప్రభాకర్ ధర్మారం వెంకటేష్ ఉద్ధమర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 14 - 04 - 2025

## మహిళలకు షాక్ పెరిగిన బంగారం ధరలు తులం ఎంత ఉందంటే



భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. పండగలు, శుభకార్యలకు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారు. కానీ ఇప్పుడు పసిడి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పసిడి ధరలు చూసి షాకవుతున్నారు జనాలు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈరోజు ఫిబ్రవరి 6న ఉదయం 7 గంటల సమయంలో దేశీయ మార్కెట్లో పసిడి ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిన్న తులం బంగారం ధర రూ.82 వేలు దాటింది. మరీ ఈరోజు ఎంత ఉందో తెలుసుకుందాం. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు వచ్చాయి. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. ఇక హైదరాబాద్ లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 1040 మేర పెరిరిగి రూ.86,240 వద్దకు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.950 పెరగడంతో తులం రేట్ రూ.79,050కు చేరింది. ఇక విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్‌స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజ్హాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## రతన్ టాటా రూ.15 వేల కోట్లు ఎవరికి వస్తాయి? వీలునామాలోని వ్యక్తుల పేర్లపై గందరగోళం ఎందుకు?

రతన్ టాటా ఈ రోజు మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలు, ఆయన నిర్మించిన సంస్థలు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కానీ ఆయన మరణానంతరం ఆయన ఆస్తి విలువ రూ.15,000 కోట్లు ఉండటంపై ఆందోళనలు పెరిగాయి. రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ టాటా వీలునామాలో చాలా మంది పేర్లు ఉన్నాయి. కానీ రతన్ టాటా రూ. 15,000 కోట్లు ఎవరికి లభిస్తాయనే దానిపై ఇప్పటికీ గందరగోళం ఉంది?

**వీలునామాలో ఈ వ్యక్తుల పేర్లు:**

రతన్ టాటా వీలునామాలో అతని ఫౌండేషన్, అతని సోదరుడు జిమ్మీ టాటా, అతని సవతి సోదరీమణులు షిరిన్, డీనా జీజీభోయ్, అతని ఇంటి సిబ్బంది ఉన్నారు. అతని వీలునామాలో అతనికి దగ్గరగా ఉన్నవారి కోసం ఆలోచనాత్మక ఏర్పాట్లు జరిగాయి. అందులో ఈ వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి.


**ఎవరికి డబ్బు వస్తుంది?**

రతన్ టాటా ఈ ఫౌండేషన్ ను ఆయన వ్యక్తిగత డబ్బుతో నిర్వహిస్తోంది. దీని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ట్రస్టీలను ఎవరు ఎన్నుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎందుకంటే రతన్ టాటా తన వీలునామాలో దీనికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన సూచనలు ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితిలో టాటా గ్రూప్‌తో అనుబంధించబడిన వ్యక్తులు ట్రస్టీ కోసం నిష్పాక్షిక వ్యక్తి సహాయం తీసుకోవచ్చు. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ఈ కేసులో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమించవచ్చు. ఇది ట్రస్టీని ఎంచుకునే హక్కు ఎవరికి ఉందో నిర్ణయిస్తుంది. టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తులు, టాటా కుటుంబం లేదా టాటా ట్రస్ట్ సభ్యులు?

**రతన్ టాటా నికర విలువ:**

రతన్ టాటా 2022 సంవత్సరంలో సామాజిక సేవ కోసం, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్ సంస్థలను స్థాపించారు. వీటిని తన డబ్బుతో నిర్వహిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థ టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లోని లో రతన్ టాటాకు 0.83% వాటా ఉంది. హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం, రతన్ టాటా వ్యక్తిగత నికర విలువ రూ.7,900 కోట్లు. కానీ ఆయన కంపెనీలలో వాటాల కారణంగా ఆయన నికర విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉందని వర్గాలు తెలిపాయి.

**కోట్లాది రూపాయలు ఏమవుతాయి?**



రతన్ టాటా తన సంపాదనను సామాజిక సేవకు ఖర్చు చేసేవారు. అటువంటి పరిస్థితిలో అతని ఆస్తులలో ఎక్కువ భాగం ద్వారా నిర్వహించబడుతుందని, మిగిలినవి ట్రస్ట్ ద్వారా చూసుకుంటారని భావిస్తారు. అతని లగ్జరీ కార్లతో సహా అతని అన్ని వాహనాలను కూడా వేలం వేసి, వచ్చిన డబ్బును కి విరాళంగా ఇస్తారు. రతన్ టాటా తన డబ్బును సామాజిక సేవ కోసం ఉపయోగించాలని కోరుకున్నారు. రతన్ టాటా .ను స్థాపించారు. శాస్త్రి, బుర్జిస్ తారాపోర్‌వాలా హోల్డింగ్ ట్రస్టీలుగా నియమించారు. కానీ ఇప్పుడు ట్రస్టీ ఎవరు అవుతారనే దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. రతన్ టాటా తన వీలునామాలో డారియస్ ఖంబట్టా, మెహ్లి మిస్త్రీ, షిరిన్, దయానా జెజీభోయ్‌లను ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నుకున్నారు. ఖంబాటా ఒక సీనియర్ న్యాయవాది, రతన్ టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తి కూడా. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా వీలునామాలో ఆస్తి నిర్వహణ గురించి నిర్దిష్ట సూచనలు లేకపోతే, మరణించిన వ్యక్తి కోరికల ప్రకారం వ్యవహరించడం కార్యనిర్వాహకుల బాధ్యత అని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది.

## తన జీవితాన్ని దార పోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు రామయ్య

నేటి తరానికి ఆదర్శప్రాయుడు

ప్రకృతి పర్యావరణం తోనే మానవ మనుగడ

వనజీవి సిద్ధాంతం

పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కు ఘన నివాళి

వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 13 :** డాక్టర్ దరిపల్లి రామయ్య ను అందరూ వన జీవి గా పిలుస్తూ ఉంటారు అని, మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దార బోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు అని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దారిపల్లి నవీన్ కుమార్ శ్లాఘించారు.పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు అని, తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య తనకు బాబాయ్ అని తెలిపారు.దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య నాకు ఊహ తెలిసిన



అప్పటినుంచి మొక్కలు నాటాలి, మొక్కలు పెంచాలి, మొక్కలను సంరక్షించాలని, రామయ్య ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు, గుట్టలు, లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కాలువల పక్కన విత్తనాలను వెదజల్లి పరితపించేవాడు.నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు అని శ్రద్ధాంజలి ఘటించారు.మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదదే సిద్ధాంతాన్ని వనజీవి రామయ్య బలంగా నమ్మారు అని తెలిపారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని ధీమా వ్యక్తపరిచారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు. వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య, ఈ లోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ, హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ మరియు ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తోపాటు వరంగల్ జిల్లా నుంచి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ గ్రీన్ జనార్ధన్, నల్గొండ సిరిసిల్ల జిల్లా ప్రకృతి ప్రకాశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

విద్యుత్ అధికారుల పర్యవేక్షణ కొరవడంతో మూగ జీవం మృతి



**ముధోల్: ఏప్రిల్13:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:సింగొల్ల రవి %ా%/. మోహన్ గ్రామం రాంటేక్. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాను. రవి వాళ్ళ పక్కనే ఉన్న పొలంలో నేలకి ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు మా ఎద్దు మేత వేసుకుంటూ వెళ్లి ట్రాన్స్ఫార్మర్ కు తగిలి కరెంట్ షాక్ కు గురై చనిపోవడం జరిగింది.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగింది ఎందుకంటే నేలకి ఆనుకొని ట్రాన్స్ఫార్మర్ పెట్టడం అనేది తప్పు అధికారులు పొలం వాళ్లకి కనీస జాగ్రత్తలు , సరైన హెచ్చరికలు చెప్పకపోవడం అధికారుల నిర్లక్ష్యం.కనీసం ఇప్పుడైనా అధికారులు మేల్కొని పొలం వాళ్లకి సరైన జాగ్రత్తలు చెప్పాలని కోరుకుంటున్నాను.మా ఎద్దు విలువ సుమారు 85,000 వరకు ఉంటది తగిన నష్టపరిహారం ప్రభుత్వం వారు చెల్లించాలని మాకు తగిన న్యాయం చేయాలని కోరుకుంటున్నాను.

## రాజీవ్ యువవికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

వేముల గోపీనాథ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి



**శాలిగౌరారం ,తెలంగాణ సేన :** నల్గొండ జిల్లా శాలిగౌరారం రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ పేదలకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని ఈ నెల చివరివరకు పొడిగించాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల.గోపీనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గోపీనాథ్ మాట్లాడుతూ శని,అది సోమవారాలు సెలవులు కావడం, సైట్ ఓపెన్ కాకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, అప్లై చేసిన దరఖాస్తులు సైతం సెలవు కావడంతో సమర్పిచలేకపోయారన్నారు. అనేక రోజులుగా కులం ఆదాయ సర్టిఫికెట్ కొరకు సెలవులు కారణంగా ఈ పథకానికి అప్లై చేసుకోవడంకష్టం గా వున్నదన్నారు.దాని కోసం ఎదురు చూస్తున్న సైట్ మొరాయించటం సర్వర్ బిజీ వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం పునరఆలోచన చేసి తేదిని పొడిగించాలన్నారు.ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలన్నారు.

## పరశురామ పురస్కారం దక్కిన ముత్యంరాజు గురుస్వామి



**శాలిగౌరారం ఏప్రిల్ 13,తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామనికి చెందిన రంగు ముత్యంరాజు గురుస్వామి కీ అత్యంత ప్రతిష్టత్మక పరశురామ పురస్కారమం అందుకున్నారు.కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీ మలయాళ భగవతి పీఠం, పరశు రామ వంశానికి చెందిన ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్‌బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రి ఆధ్వర్యంలో శబరిమలలో ఇచ్చిన పరుశరామ పురస్కారాన్ని అయ్యప్ప సీనియర్ గురుస్వామి రంగు ముత్యం రాజు గురుస్వామకీ దక్కింది.శబరిమల కన్నెముల గణపతి వద్ద ఆంజనేయ ఆడిటరియంలో అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు మాజీ అధ్యక్షులు అధ్యక్షులు ఆనంద్ గోపన్, శబరిమల పూర్వ మేల్ శాంతి శంకరన్ నంబూద్రి, శివ నరసింహన్ తాంత్రి, సుబ్రహ్మణ్యం నంబూద్రి ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ముత్యం రాజు గురు స్వామి చేస్తున్న అయ్యప్ప స్వామి దీక్ష వ్యాప్తికి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు గాను పురస్కరం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యంరాజు స్వామి మాట్లాడుతూ శ్రీ పరశురామ నిర్మితమైన శబరిమల శ్రీధర్మ శాస్తా వారి సన్నిధి లో శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం పుట్టినరోజు అరట్టు ఉత్సవాలరోజు పరశురాముడు స్థాపించిన శబరిమల దైవ సన్నిధి లో పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. పరుశరామ పురస్కరంనకు ఎంపిక చేసిన ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ బ్రహ్మశ్రీ శివ నరసింహన్ తంత్రి కీ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న ముత్యంరాజు కు పలువురు అభినందనలు తెలిపారు.

## గజ్వేల్‌లో సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం బి ఆర్ ఎస్ శ్రేణులకు ఏర్పాటు చేసిన సన్నాహక సభలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈ నెల 27 వరంగల్ జిల్లాలో నిర్వహించే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని అన్నారు, రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ పాండుగౌడ్, పాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు,నాయకులు హరి పంతులు, మ్యాకల కనకయ్య ముదిరాజ్, కృష్ణ యాదవ్, సంతోష్ రెడ్డి, పాములపర్తి కరుణాకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రేయులకు 274వ అన్నదాన



**హైదరాబాద్, తెలంగాణ సేన :** హైదరాబాద్ నగర వీధుల్లో వాహనంలో సంచరిస్తూ రోడ్ల పక్కన ఫుట్పాత్లపైన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రేయులు, సంచారజాతులవారికి 274వ అన్నదాన కార్యక్రమం నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని. ఓ, సేవ సభ్యులు శిరీష, అఖిల్, ఇఫ్రాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ అవగాహనతో ఆర్థిక అసమానతలు వైదొలుతాయి

రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్

ఆర్.టి.ఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 13 :** యాదవులు రాజకీయ అవగాహన పెంపొందించుకోవాలని తద్వారా ఆర్థిక అసమానతలు వైదొలుతాయని యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అభిప్రాయపడ్డారు.ఆదివారం పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనం లో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో యాదవులకు రాజకీయ అవగాహన తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్.టి.ఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, కాలానుగుణంగా మన జీవన విధానంలో మార్పులు తీసుకురావాలని, చైతన్యవంతమైన సమాజం కోసం విద్యావంతులంతా కృషి చేయాలన్నారు. ముందుగా కులదైవం శ్రీకృష్ణుని కి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, తుక్కాపురం మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ , న్యాయవాది నరసింహ యాదవ్ , తోటకూర యాదయ్య యాదవ్ ,స్కూల్ కరస్పాండెంట్ , జిల్లా కార్య దర్శులు మండల అధ్యక్షులు కార్యదర్శులు యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట నియోజకవర్గం 3వ డివిజన్ కు చెందిన మంచినీళ్ల నాగరాజు గారి నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు పోలీసులు గ్రీన్ సిగ్నల్..!!




**వరంగల్ తెలంగాణ సేన :** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఎట్టకేలకు పోలీసుల అనుమతి లభించింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చనున్న రజతో త్సవ సభకు శనివారం సాయంత్రం నాడు వరంగల్ జిల్లా పోలీసులు అనుమతి నిచ్చారు.వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్ కుమార్‌లు పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ సభలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో, కోర్టుల ద్వారా అనుమతులు పొందడం జరిగింది. ఆ అనుభవం దృష్ట్యా, రజ తోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. నిన్న సాయంత్రం పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, హైకోర్టులో వేసిన కేసును బీఆర్ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది..!!

## కల్వరి చర్చి లో చలి వేంద్రం ప్రారంభం



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట కల్వరి బాప్టిస్ట్ చర్చి లో మట్టల ఆదివారము ఆరాధన జయహెూత్సవం కార్యక్రమము ఊరేగింపుగా తిరిగి చర్చికి రావడం జరిగింది చర్చిలో ఏసుక్రీస్తు శాంతి మార్గాన్ని పాస్టర్ రెవ పి బి రూబెన్ బోధించాడు తర్వాత కల్వరి బాప్టిస్ట్ సంఘ పాస్టర్ కమిటీ వారు చలివేంద్రాన్ని ప్రారంభించారు బాటసారుల దాహం తీర్చడానికి ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మారపెల్లి అశోక్ సెక్రటరీ సదిరం దేవేందర్ ట్రెజరర్ పరికి ప్రశాంత్ సలహాదారుడు ఆకునూరు సాంబయ్య జేరుపోతుల ప్రభాకర్ జన్ను శ్రీను స్త్రీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332